**Publication: Prajasakthi**

**Headline: Signature Collection from Centuary Mattress**

**Date: May 17, 2018**

# సెంచురీ మాట్రెస్ 'సిగ్నేచర్' కలెక్షన్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విశాఖపట్నం ప్రతినిధి

దేశంలోనే సుప్రసిద్ధ పరుపుల (బెడ్స్) బ్రాండ్లలో ఒకటైన సెంచురీ మ్యాట్రెసెస్ తన సిగ్నేచర్ కలెక్షన్‌ను బుధవారం విశాఖలోని నోవాటెల్ హోటల్‌లో ఆవిష్కరించింది. విశాఖను తమ సంస్థ ఎంచుకోవడంలో ముఖ్య ఉద్దేశం ఆకర్షణీయమైన డిజైన్లలో అందుబాటు ధరల్లో విశాఖ ప్రజలకు అందించడమే లక్ష్యమని విలేకర్ల సమావేశంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉత్తమ్ మలానీ వెల్లడించారు. తమ బ్రాండ్ అంబాసిడర్, అంతర్జాతీయ టెన్నిస్ స్టార్ సానియా మీర్జా స్ఫూర్తితో సెంచురీ సిగ్నేచర్ కలెక్షన్ లక్షణాలను ఏర్పాటు చేసుకుందన్నారు. దేశంలోనే 3 వేల మంది డీలర్లు సెంచురీ మ్యాట్రెస్‌లో భాగస్వాములుగా ఉన్నారన్నారు. 2025 నాటికి దేశంలోనే నంబర్ 1 పరుపుల కంపెనీగా నిలవాలనే లక్ష్యంతో ప్రతి 3 సంవత్సరాలకూ తమ ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవడంపై కృషి చేస్తున్నామని ఈడీ తెలిపారు. సిగ్నేచర్ కలెక్షన్ అనేది సెంచురీ సంస్థ 30ఏళ్ల నాణ్యత గల ఉత్పత్తికి నాయకత్వం, భారతీయ బెడ్డింగ్, కంఫర్ట్ పరిశ్రమలో వినూత్నమైన ఆవిష్కరణల సమ్మేళనమన్నారు. తమ సంస్థకు చెందిన ప్రతి పరుపూ 7 సంవత్సరాల వారెంటీతో మార్కెట్‌లోకి వదులుతున్నామన్నారు. త్వరలో పశ్చిమ భారతదేశంలో రూ.50కోట్లతో మ్యాట్రెస్సెస్ సంస్థ పెద్ద పరిశ్రమను పెడుతుందన్నారు. ఆన్‌లైన్‌లోనూ, రిటైల్ మార్కెట్‌లోనూ తమ బెడ్స్ వినియోగదారులకు లభ్యమవుతాయన్నారు. రూ. 14 వేల నుంచి రూ.25 వేల వరకూ బెడ్ ఖరీదు ఉంటుందన్నారు.



సిగ్నేచర్‌ను ఆవిష్కరిస్తున్న సెంచురీ సంస్థ ఈడీ ఉత్తమ్‌మలానీ